
క్లుప్తంగా

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



ఆదిమూలపు సురేష్ దద్దాల నారాయణ

సింగరాయకొండ: నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ భోగభాగ్యాలతో సుఖసంతోషాలను అందించాలని, ప్రతి ఇంట సిరి సంపదలు వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే సంక్రాంతి వేడుకలను అందరూ సంతోషంగా జరుపు కోవాలన్నారు. ప్రతి ఇంటా భోగా భాగ్యాలు కలగాలని, పాడి పంటలు అభివృద్ధి చెందాలని, అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా, ఆనందంగా విరజిల్లాలని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సవాలతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ


పొన్నలూరులో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏఎస్సై బాలకృష్ణమూర్తి

పొన్నలూరు: స్థానిక వినాయక్ నగర్‌లో ఆదివారం వినాయక్ యూత్ ఆధ్వర్యంలో 150 మంది పేదలకు ఏఎస్సై బాలకృష్ణమూర్తి చేతుల మీదగా పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ వివేకానందస్వామి జయంతి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వినాయక్ నగర్ యువత నిరుపేదలకు దుప్పట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ముమ్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

పొగాకు బ్యారన్ దగ్ధం


మంటల్లో దగ్ధమవుతున్న పొగాకు బ్యారెన్

కొండపి: పొగాకు బ్యారన్ దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని పెద్దకల్లగుంటలో ఆదివారం జరిగింది. అగ్నిమాపక శాఖాధికారి సీహెచ్ వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద కండ్లగుంట గ్రామానికి చెందిన దూదిపల్లి కోటయ్యకు చెందిన పొగాకు బ్యారన్ క్యూరింగ్ జరుగుతున్న సమయంలో అల్లుడు కర్ర జారి మొద్దు గొట్టంపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖాధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.2.5 లక్షల మేర ఆస్తినష్టం సంభవించింది.

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం


బహుమతులు అందచేస్తున్న స్వామిజీ

కనిగిరిరూరల్: జాతీయ యువజన దినోత్సవ వేడుకలను కనిగిరిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాంగనగర్‌లో రామకృష్ణా ధ్యాన మందిరంలో రామకృష్ణా సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్రపై ప్రతిభా పోటీ పరీక్షలు నిర్వహించారు. ప్రతిభా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కడప రామకృష్ణా మఠానికి చెందిన శ్రీమత్ స్వామి సన్నివాసానందజీ మహారాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత చరిత్ర గురించి వివరించారు. సేవా సమితి నాయకులు కందుకూరి ప్రసాద్, ఎర్రారెడ్డి, దిరిశవంచ సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారింది..

పనులు ఆగిపోయాయ్..!


హనుమంతునిపాడులో అగిన కేజీబి కాలేజీ భవన నిర్మాణాలు


బేస్‌మట్టం లెవల్‌లో ఆగిన పనులు

హనుమంతునిపాడు:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అటు సంక్షేమ పథకాలు, ఇటు అభివృద్ధి రెండూ ఆగిపోయాయి. ఆరు నెలలుగా కాలక్షేపం చేస్తున్న ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఏంజరుగుతుందో కూడా పట్టించుకోవడం లేదు. దీంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వేగంగా సాగిన నిర్మాణాలు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లు సైతం చేసిన వరకు బిల్లులు చేసుకొని పలాయానం చిత్తగించేశారు. దీంతో ఈ భవన నిర్మాణాలు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

- అర్ధంతరంగా నిలిచిన కస్తూర్బా భవన నిర్మాణాలు
- ప్రభుత్వం మారగానే పనులు నిలిపేసిన కాంట్రాక్టర్
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వడివడిగా నిర్మాణం
- కూటమి ప్రభుత్వంలో పట్టించుకునే వారు కరువు

అర్ధంతరంగా నిలిచిపోయి..

మండల కేంద్రమైన హనుమంతునిపాడులో కస్తూర్బా జూనియర్ కాలేజీ విద్యార్థులకు భవన నిర్మాణానికి సర్వశిక్ష అభియాన్ నుంచి రూ.1.60 కోట్లు నిధులు మంజూరయ్యాయి. పనుల టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాడు. అవసరమైన మెటీరియల్ తరలించి ఒక భవనాన్ని దరవాజ్ లెవల్ వరకు పూర్తి చేశాడు. రెండు భవనాలు బేస్‌మట్టం వరకు పూర్తి చేశాడు. పని ప్రాంతంలో కావాల్సిన మెటీరియల్ కూడా అందుబాటులో ఉంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కసారిగా పనులను నిలిపివేశాడు. పనులు చేసినంత వరకు బిల్లులు చేయించుకున్నాడు. తరువాత నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదు. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న ఇసుక, కంకర, ఇనుము చోరీకి గురవుతుంది.

విద్యార్థుల అవస్థలు తీరేనా..?

కస్తూర్బాలో చదివే జూనియర్ కాలేజీ విద్యార్థినులకు గదులు లేక అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న గదుల్లోనే సర్దుబాటు చేసుకొని నెట్టుకురావాల్సిన పరిస్థితి. అయితే దీని వల్ల విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరై పనులు ప్రారంభం కావడంతో విద్యార్థినులు సంతోషించారు. త్వరలో తమ ఇక్కట్లు తీరుతాయని భావించారు. కానీ ప్రభుత్వం మారగానే పనులు నిలిపివేయడంతో భవన నిర్మాణాలపై నీలినీడలు అలుముకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నిర్మాణాల గురించి పట్టించుకోలేదు. కనీసం గత ప్రభుత్వ హయాంలో ఎంత మేర పనులు జరిగాయి, ఇంకెంత పనులు ఉన్నాయో వంటి సమీక్షలు చేసింది లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కస్తూర్బా కాలేజీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నాలుగు కుటుంబాలకు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న ట్రస్టు చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు

హనుమంతునిపాడు: మండలంలో నాలుగు పేద కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ నాయకుడు చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా చైర్మన్ చిట్యాల విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆదివారం ఆర్థికసాయం అందించారు. గాయంవారిపల్లిలో ఇటీవల మృతి చెందిన చర్చి పాస్టర్ డేవిడ్ కుటుంబాని, కొండారెడ్డిపల్లిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఉస్తేల వెలుగొండయ్య, దాసరిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వైస్ సర్పంచ్ ఉస్తేల దేవకరుణమ్మ వారి గ్రామాలకు వెళ్లి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందజేశారు. తిమ్మారెడ్డిపల్లి పంచాయతీలోని మారెళ్లవారిపల్లిలో డయాలిసిస్ చేయించుకుంటున్న దారా నాగరాజును పరామర్శించి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం పెద్దగొల్లపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు తరుపున రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, యూత్ అధ్యక్షుడు దాసరిపల్లి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ రుద్రపాటి రాజు, ఎంపీటీసీ నారాయణస్వామి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి,చిట్యాట నాగార్జున్‌రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి,కలుకూరి చిన్న, పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ ఆలా శివ, రాఘవరెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వర్లు,కోలా గురవయ్య,నరేంద్రరెడ్డి నారయురలు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గురువులు

పొన్నలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 30 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మళ్లీ అదే పాఠశాల్లో కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయికకు అప్పటి విద్యార్థుల్లోని సన్నపురెడ్డి మాల్యాద్రి, పల్లపోతు మాధవరావు చొరవ తీసుకొని ముందుకు వచ్చి తమతో చదువుకున్న విద్యార్థులతో సంప్రదింపులు చేసి ఒకచోటకు తీసుకొచ్చారు. ఈ ఆత్మీయ కలయిక ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలతో ఉత్సాహంగా సాగింది. 1994–95లో పదో తరగతి చదివిన వీరంతా పాఠశాల్లో కలుసుకుని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. సుమారు 62 మంది పూర్వ విద్యార్థులు విచ్చేసి తమకు విద్యాబోధన చేసిన గురువులకు ఘనంగా స్వాగతం పలికారు. పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలు నెమరు వేసుకొని గురువులైన వాసుదేవరావు, సుబ్బారావులకు పాదాభివందన చేసి ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేశారు.

వివేకానందుడి జీవితం ఆదర్శనీయం


వివేకానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏఎస్సై


వివేకానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పొన్నలూరు: స్వామి వివేకానందుడి జీవితాన్ని యువత, ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఏఎస్సై బాలకృష్ణమూర్తి అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్థానిక జెడ్పీ పాఠశాల్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన గొప్ప వ్యక్తి వివేకానంద స్వామి అన్నారు. ఆయన ప్రజ్ఞ, మేధా సంపత్తిలో భారతీయులు మరెవరికి తక్కువ కాదని ప్రపంచానికి నిరూపించారన్నారు. ఆధునిక భారతదేశం ప్రపంచంలోనే ఒక మహత్తర శక్తిగా ఎదగడానికి ఆయన పటిష్ఠమైన పునాదులు వేశారన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

పామూరు: స్వామి వివేకానందుని బోధనలు అనుసరణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య అన్నారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలను స్థానిక బీజేపీ కార్యాలయం వద్ద కేవీ రమణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వివేకానందుని విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నాయకులు పెరమన విజయకుమారాచారి, చింతపూడి మల్లికార్జున, బొంతల హజరత్‌కుమార్, దేవిశెట్టి పవన్, పాడే అరవింద్, సింగరాజు శివకృష్ణ, ద్రోణాదుల చరణ్, పాతపాటి పవన్, నాగేంద్ర పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం


పుష్పయాగంలో నారాయణస్వామి వారి ఏకశిలా విగ్రహమూర్తి


పుష్పయాగంకోసం స్వామివారిని పల్లకిపై తీసుకువస్తున్న చైర్మన్, ఈఓ, ఉభయదాతలు


పుష్పయాగంలో పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో స్వామి ఏకశిలా విగ్రహమూర్తికి మహా పుష్పయాగం ఆదివారం వైభవంగా సాగింది. ఎంపీటీసీ ముడుమాల నారాయణరెడ్డి, రాములమ్మ దంపతులు, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మంకాల శివప్రసాద్, రావినూతల రమేష్‌లు వేదమంత్రాలతో మొదట స్వామికి మూలమంత్రి హవనసహిత రుద్ర నవగ్రహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం చతుర్వేద పూర్వక పుష్పయాగం నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ గిరిరాజు నరసింహబాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన, భూమిరెడ్డి, వెంకటరెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, ముడుమాల నారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాలనారాయణరెడ్డి, జయమ్మ రత్తమ్మ, ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మాజీ మండల అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా గోపూజ, మహానివేదన


గోపూజలో పాల్గొన్న ఆలయ కమిటీ, భక్తులు


మహానివేదన ప్రదక్షిణోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహానివేదన, గోపూజ కార్యక్రమం ఆదివారం అర్చకులు మంకాల శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నారాయణస్వామి మూల విగ్రహమూర్తికి, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులకు అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ ఎస్‌జీఆర్. నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి


చదవడం మాకిష్టం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

టంగుటూరు: పుస్తక పఠనం విధిగా అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ నిర్వాహకుడు వర్ధనరాజు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు.

డయాలసిస్ కేంద్రం తనిఖీ


రోగులతో మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరిరూరల్: డయాలసిస్ రోగులకు మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని ఆదివారం అయన తనిఖీ చేశారు. డయాలసిస్ చేయించుకుంటున్న రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొంతమంది రోగులు కొన్ని రోజులుగా మందులు సక్రంగా అందడం లేదని, డబ్బులు పెట్టి బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని చైర్మన్‌కు వివరించారు. దీంతో నిర్వాహకులతో, వైద్యులతో చైర్మన్ గఫార్ మాట్లాడి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్ర నిర్వాహకులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. డయాలసిస్ కేంద్రంలో రోగులకు ఉన్నత సేవలు అందించాలని తెలిపారు.

కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు


సీఐ సోమశేఖర్

కొండపి: సంక్రాంతి పండగను పురస్కరించుకొని సర్కిల్ పరిధిలో కోడిపందేలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ జి. సోమశేఖర్ హెచ్చరించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో, గ్రామ శివార్లు, ఇతర ప్రాంతాల్లో కోడిపందేలు పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమన్నారు. ఎవరైనా ఈ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా సాంప్రదాయ క్రీడా పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ప్రతీక అని కుటుంబసభ్యులతో ఆనందోత్సవాలతో సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలన్నారు. జూదానికి బానిసై కోర్టు కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దన్నారు. ఉద్యోగాలు, పాస్‌పోర్టులకు దరఖాస్తు చేసుకునే సమయంలో కేసులు అడ్డంకిగా మారుతాయని హితవు పలికారు.

గోకులం షెడ్ల ప్రారంభం


పిన్నికవారిపాలెంగ్రామంలోని గోకులం షెడ్లు ప్రారంభిస్తున్న ఎంపీడీఓ జగదీష్


గోకులం షెడ్లు ప్రారంభిస్తున్న నాయకులు

మర్రిపూడి: మండలంలోని పిన్నికవారిపాలెం, రాజుపాలెం, గార్లపేట గ్రామాల్లో గోకులం షెడ్లను ఎంపీడీఓ జగదీష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పిన్నికవారిపాలెం గ్రామానికి చెందిన నెలకుర్తి వీరనారాయణ, రాజుపాలెం గ్రామంలో ఎర్రమోతు వెంకటేష్, గార్లపేట గ్రామానికి చెందిన దేవరపల్లి జమానాలకు సంబంధించిన గోకులం షెడ్లను ప్రారంభించారు. ఒక్కో గోకులం షెడ్ విలువ రూ. 2.30 లక్షలన్నారు. గ్రామాల్లో పాడిపరిశ్రమ వృద్ధి చెందేందుకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై షెడ్లు మంజూరు చేసిందన్నారు. పశుసంపదను పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఏపీఓ జి.రాంబాబు, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని కాకుటూరివారిపాలెం, వల్లూరు, మల్లవరప్పాడు, తూర్పునాయుడుపాలెం, ఆలకూరపాడు, టంగుటూరు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను గ్రామ సర్పంచులు ప్రారంభించారని ఏపీఓ సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఎవరైనా గోకులాల కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హులైతే మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ బ్రహ్మయ్య, ఈసీలు, టీఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి


విజేత టీంతో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి

కనిగిరిరూరల్: విద్యార్థులు, యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. ఏఐఎస్ఎఫ్, వైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ప్రారంభించారు. కబడ్డీ పోటీల్లో బొమ్మిరెడ్డిపల్లికి చెందిన కబడ్డీ టీం విజేతగా నిలిచి ప్రథమ బహుమతి సాధించింది. జూనియర్ కాలేజీకి చెందిన గురు టీం రన్నర్‌గా నిలిచింది. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జీవీ రామారావు, డీహెచ్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పుట్టా సుబ్బారావు, ఎస్‌కే నజీముద్దీన్, సీహెచ్ పవన్ కళ్యాణ్, సయ్యద్ ఇప్రాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.